శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# అమ్మో.. దగదర్తా.. హడలిపోతున్న అధికారులు




**దగదర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి 30కిలోమీటర్లు, జాతీయ రహదారికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న దగదర్తిలో పనిచేసేందుకు అధికారులెవరూ ముందుకు రావడం లేదు. జిల్లా కేంద్రానికి 130 కిలోమీటర్ల దూరంలోని సీతారామపురం, వరికుంటపాడు మండలాలకు వెళ్ళేందుకు సిద్ధమంటున్నారు కాని దగదర్తి మండలానికి వచ్చేందుకు మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. పాలకుల శాపమో.. అధికారుల పాపమా? అన్నట్లుగా ఉందని మండల వాసులు గగ్గోలుపెడుతున్నారు. గత 20సంవత్సరాలుగా దగదర్తి మండలంలో పనిచేసిన ప్రతి అధికారి శాఖాపరమైన చర్యలకు గురవుతున్నారు. గత20 ఏళ్ళ కాలంలో రెవెన్యూ కార్యాలయంపైనే మూడుసార్లు అవినీతి నిరోదకశాఖ అధికారులు దాడులుచేసి ముగ్గురు అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. 1999వ సంవత్సరం నుంచి నేటివరకు పనిచేసిన ఎం.ఆర్.ఒ లందరూ దాదాపు సస్పెన్షన్‌కు గురైనవారే, దగదర్తి మండలంలో కొంతమంది రెవెన్యూ అధికారులైతే పింఛన్లు తీసుకునేందుకు సైతం అనర్హులుగా పరిగణింపబడ్డారంటే దీనికి కారణం దగదర్తి మండలంలో రాజకీయనాయకుల ఒత్తిడికారణంగా పనులు చేసిన అధికారులు ఈవిదంగా బలైపోతున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. గత ప్రభుత్వం హయాంలో ముగ్గురు తహశీల్దార్లు సస్పెన్షన్‌కు గురై అవినీతి నిరోధకశాఖ దాడులలో పట్టుబడ్డారు. మరో తహశీల్దార్ స్థాయి అధికారి నేటికి రిటైరై నాలుగేళ్ళు గడుస్తున్న రిటైర్‌మెంటు బెనిఫిట్స్ పొందక పెన్స్‌న్‌రాక కాలం వెళ్ళదీస్తున్నారు. మండలంలో 12 కిలోమీటర్ల మేర జాతీయరహదారి కలిగి ఉండడం రైల్వేలైను విమానాశ్రయం కోసం సుమారు 60 శాతం భూసేకరణ జరిగివుండడం ఆనంతవరం కె.కె గుంటలలో పరిశ్రమలు స్థాపించి నడుస్తుండడం సాగునీటి వనరులు పుష్కలంగా వుండడం భూములకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. దీన్ని అవకాశంగా మలచుకున్న రాజకీయనాయకులు రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి రికార్డులు తారుమారు చేస్తుండడంతో మండలంలో ఈపరిస్తితి దాపురించిందని మండలవాసులు పేర్కొంటున్నారు. దగదర్తి మండలంలో ప్రజలు రాజకీయ పరిపక్వత చెందినవారై చట్టాలపై అవగాహనకలిగి వుండడంతో న్యాయ స్థానాలను ఆశ్రయిస్తుండడంతో తప్పులు చేసిన అధికారులు శిక్షలకు గురౌతున్నారు. దీనికి ఉదాహరణ దగదర్తి మండలంలోని పలుశాఖల అధికారులు సమాచారహక్కు చట్టం కమీషనర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం పదులసంఖ్యలో సమాచారహక్కుచట్టం అప్పీళ్ళు కమీషనర్‌వద్ద నేటికి పెండింగ్‌లో వున్నాయి. మండలంలోని భూముల విషయంలో వివిధ న్యాయ స్థానాలలో వందల కేసులు ప్రస్తుతం నడుస్తున్నాయి. ఒక్క విమానాశ్రయ భూసేకరణలోనే 60పిటీషన్‌లు రాష్ట్ర హైకోర్టులో దాఖలయ్యాయంటే మండలంలో రాజకీయ ఒత్తిళ్ళు ఏవిధంగా పనిచేస్తున్నాయో అర్ధంచేసుకోవచ్చు. పోలీసు విభాగానికి వస్తే దగదర్తిలో పనిచేసేందుకు ఏ ఎస్.ఐ ముందుకురాకపోవడం గమనార్హం. దగదర్తి పోలీస్‌స్టేషన్‌లో 11మంది సిబ్బంది కొరతఉంది. విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాదిహామి, వెలుగు,ఏ శాఖలోనూ అధికారులిక్కడ పనిచేయాలంటే హడలిపోతున్నారు.

## మహాశివరాత్రికి శ్రీమల్లికార్జునస్వామికి విశేషపూజలు



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఈ నెల 18న మహాశివరాత్రి పురస్కరించుకొని జొన్నవాడలోని శ్రీమల్లికార్జుస్వామి వారికి అభిషేకాలు విశేషపూజలు వేకోజాముల 5.30 నిమిషాల నుండి ప్రారంభమౌతాయని ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ జొల్లు వెంకటసుబ్బయ్య తెలిపారు. ఉదయం 5.30 నిమిషాలకు అమ్మవారికి పులకాపుసేవ, 6.30 నిమిషాలకు శ్రీవార్ల దర్శనం, ఉదయం 7.30 నిమిషాలకు నవావరణపూజ, ఉదయం 9.00 గంటలకు స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, ఉదయం 10.30 నిమిషాలకు కళ్యాణోత్సవం, రాత్రి 8 గంటలకు వెండి రథోత్సవం, రాత్రి 10 గంటలకు కామాక్షితాయికి పులకాపుసేవ, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 1 గంటలకు శ్రీవార్ల వెండి నందిసేవ, శివరాత్రి పర్వదినం సందర్భంగా పరోక్షంగా స్వామి వారికి లింగోద్భం కాల అభిషేకం జరిపించుకునే భక్తులు 1116 లు టిక్కెట్టు రుసుం చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9491000734 నెంబర్‌కి తెలియజేయాలని అన్నారు.

## ఈ నెల 17న దేవాదాయశాఖ అదనపు కమీషనర్ రాక



**కందుకూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త** ఈ నెల 17న కందుకూరు శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణ పనులు పరిశీలి ంచేందుకు దేవాలయ అదనపుకమీషనర్ అజాద్ వస్తున్నట్లు శాసనసభ్యులు మానుగుంట మహీధ్రర్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయం త్రం పట్టణంలోని అంకమ్మతల్లి దేవాల య నిర్మాణ పనులను ఆయన పరిశీలి ంచారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూపనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. త్వరలో ప్రారంభోత్సవానికి తుది మెరుగులు దిద్దుతున్నట్లు వెల్లడించారు. రాత్రింబవళ్లు చాలామంది ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని వారందరినీ అభినందించారు. భక్తులు విరాళం ద్వారా పురాతన గుడిని పున:నిర్మాణికి అవకాశం కల్పించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పరంగా నిధులు రావాల్సి ఉందని, ఇందుకోసం దేవాదాయశాఖ అదనపు కమీషనర్ ఆజాద్ కందుకూరు వస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు, తల్లపునేని వెంకటేశ్వర్లు, ఆవుల మాధవరావు, కొడాలి కోటేశ్వరరావు, టివి9 శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 98వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్



**వింజమూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వింజమూరులోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 98వ గ్రిగ్‌మెమోరియల్ నియోజ కవర్గ టోర్నమెంట్‌ను జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన , ఎంఇఒ ఇ.మాలకొండరావ్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్యలు పోటీల ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల పిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు నిజజీవితంలో ప్రతిరోజూ దైనందిన కార్యక్రమాలు గావించడం వలన ఆరోగ్యంగా ఉంటారని, ఎటువంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8మండలాల పాఠశాలల నుంచి 600మంది విద్యార్ధిని, విద్యార్థులు గ్రిగ్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారన్నారు .రన్నింగ్, గేమ్స్, త్రోబాల్ , క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, తిరుపాలురెడ్డి , హర్ష, బాషా, ఉదయగిరి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన పిడిలు, పిఇటిలు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా వంశీకృష్ణ



**ఉదయగిరి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సబ్‌రిజిష్టార్ వెంకటరమేష్ సస్పెండ్ అయిన నేపద్యంలో ఇన్‌చార్జి సబ్ రిజిష్టార్‌గా పి వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. వంశీకృష్ణ అల్లూరు నుండి అధికారుల ఆదేశాల మేరకు ఇన్‌చార్జి సబ్‌రిజిష్టర్‌గా వచ్చినట్లు తెలిపారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి




**మనుబోలు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి దేశ చరిత్రలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం చెరెడ్డి పద్మనాభరెడ్డి కళ్యాణమండపంలో బుధవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారధుల శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారని తెలిపారు. వీటిని లబ్దిపొందిన వారి ఇళ్ళకు వెళ్లి ప్రభుత్వంపైన ఎలాంటి అభిప్రాయాలు వున్నాయో తెలుసుకొనే సమాచారం గృహ సారధుల పని చెప్పారు. ఇందుకోసం గృహ సారధులకు ఇచ్చిన స్టిక్కర్, వే బుక్కు పెన్ను, మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఆయన గృహ సారధులకు చూపించి వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేయలేని పనులు వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎలా చేశాడు, బటన్ నొక్కితే ఏ పథకాలు లబ్దిదారుల ఖాతాలో జమ చేశాడనే విషయాలను ప్రతి లబ్దిదారుల దగ్గర అడిగి తెలుసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అంటించాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుండాల వజ్రమ్మ, మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, నెట్‌కాఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకుడు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుండాల చందన, తిక్కవరపు వెంకట రమణారెడ్డి, సర్పంచ్ కంచి పద్మమ్మ, వైసిపి నాయకులు ఏడెం మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసిలు దువ్వూరు రాజేశ్వరి, తుపాకుల కల్పన, వైసిపి నాయకులు, సర్పంచ్ ఉగ్గుమూడి శశిరెడ్డి, కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్, కాగితలపూరు సర్పంచ్ చెవుడుగుంట ఏడుకొండలు, గుమ్మడి వెంకట సుబ్బయ్య, ముంగర రవీందర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, వి.భాస్కర్‌రెడ్డి, కోదూరు విజిల్‌రెడ్డి, గుమ్మా రవి, సోషల్ మీడియా ఇన్చార్జ్ గుంజి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాలల వెట్టిచాకిరి నిర్మూలన వారోత్సవాలు



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీ నుంచి జిల్లాలో ప్రారంభమైన బాలల వెట్టి చాకిరి నిర్మూలన వారోత్సవాలు 15వ తేదీ బుధవారం నాటితో ముగిశాయి. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయక్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బాలల హక్కుల కోసం 18 సంవత్సరాల లోపు ఉన్న బాలలచే వెట్టిచాకిరీ చేయించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రధానంగా ఇటుక బట్టీలు తయారీ, ఊరగాయల తయారీ పరిశ్రమలు, కోళ్ల ఫారాలు తదితర పరిశ్రమలలో ఎక్కువగా బాలల చేత యాజమాన్యాలు పనులలో పెట్టుకుని వెట్టిచాకిరీ చేస్తుంటారు. అలాంటి ప్రాంతాలను జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులునాయక్ తమ బృందంలోని కార్మికశాఖ అధికారి, సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బందిని వెంట తీసుకెళ్లి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పలు చోట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వసతి గృహాల్లో సందర్శించి బాలలకు అందుతున్న పౌష్టికాహారం, బాలల హక్కులు తదితర వాటిపై ఆరా తీయడం జరిగింది. ఈ నేపథ్యంలో బాలల హక్కులు, బాలలు వివక్షతకు లోనైతే ఎవరిని సంప్రదించాలని టోల్‌ఫ్రీ నెంబర్లు తదితర వాటిపై జడ్జి శ్రీనివాసులు నాయక్ బాలలకు అవగాహన కల్పించారు. ఈ వారోత్స వాల్లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సులు కూడా నిర్వహించారు. ప్రజలకు ఏమి అవసరం ఉన్నా జిల్లా న్యాయసేవాధికారసంస్థను సంప్రదించవచ్చని మీకు తాము తగిన సూచనలు, సలహాలు అందజేస్తామని జడ్జి ప్రజలకు తెలిపారు. పిల్లలను బడికి పంపలేకపోతే తామే దగ్గరుండి పిల్లలను సంక్షేమ వసతి గృహాల్లో చేర్పించి మంచి విద్యను అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు, వడ్ల మిల్లులు, ఊరగాయల పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో 18 సంవత్సరాల లోపు కలిగిన బాలల ను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. వృద్ధుల ఆశ్రమాల్లో జడ్జి సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న వారి వివరాలను తెలుసుకున్నారు. చివరిరోజు బుధవారం చందనబ్రదర్స్, శుభమస్తు, సీఎంఆర్ వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. అక్కడ పనిచేస్తున్న వారి నుంచి వివరాలు సేకరించారు. పనిచేసే సమయం, జీతాలు, వారికి కల్పించిన వసతులను అడిగి తెలుసుకున్నారు.

# సంక్రాంతిపల్లిలో నెల్లూరు ఆర్డీఓ పర్యటన



**సంక్రాంతిపల్లి(రాపూరు), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** మండలంలోని సంక్రాంతిపల్లి గ్రామంలో బుదవారం నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.మలోలా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఈ గ్రామంలో నివాస గృహాలు కోల్పోయిన 32 మంది లబ్దీదారులకు హైకోర్టు సూచనలో భూసేకరణ ద్వారా ఎంత మొత్తం పరిహారం చెల్లించేందుకు వచ్చి ఒక్కో లబ్దీదారునికి రూ. 1 లక్ష నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. అయితే తామకు నష్ట పరిహారం కింద రూ. 10 లక్షలు ఇవ్వాలని కోరారు.

అయితే భూసేకరణ చట్టం కింద రూ. 1 లక్ష మాత్రమే చెల్లించే అవకాశం వుందని ఆర్డీఓ వారికి వివరించారు. అయితే ఆ మొత్తానికి లబ్దీదారులు ఒప్పుకోకపోవడంతో ఆధికారులు వెనుతిరిగారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు భూసేకరణ ద్వారా పరిహారాం చెల్లించేందుకు తాము వచ్చినట్లు తెలిపారు. అయితే వారు ప్రభుత్వం ఇచ్చే పరిహారం కన్నా 10 రెట్లు ఎక్కువగా పరిహారం కోరుతున్నందున విషయాన్ని గౌరవ న్యాయస్థానానికి నివేదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన తహశిల్దార్ వై.సుభాషిణీతో కలసి యంఎల్‌సీ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ కేంద్రాలను సిఐ కోటశ్వర రావు, ఎస్‌ఐ కాంతి కుమార్‌తో కలసి పరిశీలించారు. ఈయన వెంట డిటి ఆశోక్, సర్వేయర్ అశోక్, తదితరులున్నారు.

## శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణానగర్‌లోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా సాయింత్రం పుట్టా బంగారం స్వీకరణ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ నిర్వహించారు. అనంతరం విష్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవచనమ్, రక్షాబన్ధనమ్, అంకురారోపణ, వైనతేయపటాధివాసం, మంగళశాసనమ్, తీర్థప్రసాద వితరణ జరిగింది. ఉభయకర్తలుగా శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థాన పాలక మండలి వారు వ్యవహారించారు. భక్తులు

## మొగిలిచర్ల తిరునాళ్ళకు ప్రత్యేక ఆర్టీసి బస్సులు



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి తిరునాళ్ళకు భక్తుల సౌకర్యార్ధం కావలి ఆర్టీసి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి నుండి సాయిపేట లక్ష్మీపురం మీదుగా పది బస్సులు, కొమ్మి, కొండాపురం మీదుగా 8 బస్సులు, కలిగిరి నుండి ఏడు బస్సులు నడుపుతామని ఆయన తెలిపారు. అంతేకాకుండా కావలి పెద్దపవని బస్టాండ్ నుండి కలిగిరి, కొండాపురం, సాయిపేట, లింగసముద్రం, తాతా హోటల్, మొగిలిచర్ల గ్రామాల్లో తాత్కాలిక బస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బస్ స్టేషన్లలో విచారణాధికారులు, వాలంటీర్లు, మెకానికల్ సిబ్బంది భక్తులకు సేవలందిస్తారన్నారు. భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మొగిలిచర్ల తిరునాళ్ళకు సురక్షితంగా, సుఖవంతంగా, శుభప్రదంగా ప్రయాణించి దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# రాపూరమ్మ తల్లి ఉత్సవ విగ్రహానికి వైభవంగా అభిషేకాలు





**రాపూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** రాపూరు గ్రామ దేవత అయిన శ్రీ రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న మహాకుంభాబిషేకంలో బాగంగా రెండవ రోజైన బుధవారం ఉదయం గణపతి పూజా పుణ్యాహావచనం, యాగశాల ప్రవపేశం, మహాకళశ ఆహ్వాన, ఆరాధన, ద్వార తోరణ, ధ్వజకుంభ పూజ, ఆగ్ని ప్రతిష్ఠ మూల మంత్రహోమం, సోమకుంభ హోమం, శాంతి హోమం, నవగ్రహ హోమం, నిర్వహించారు. 11 గటలకు అమ్మవారి ఉత్సవ మూర్తికి క్షీరాధివాస నివేధన, మంగళనిరాజనం నిర్వహించారు. అనంతరం వేదపండితులు, వేదమంత్రాలతో మహా పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం 4.30 నిమిషాలకు అంగన్యాస హోమం, కరన్యాస హోమం, శ్రీ సూక్త హోమం, శాంతి హోమం, అఘుపూర్ణాహుతి, అష్టబలిహరన నిర్వహించారు. రాత్రి 8 గంటలకు అమ్మవారి ఉత్సవ మూర్తికి ధ్యాన, వృష్ప, వలచాయాదర్పణ సహితపంచశయ్యాధి వాసం నిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## వెంకటేశ్వరపురంలో తేజో గ్రామ నిర్మాణం



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పరిధిలోని వెంకటేశ్వరపురంలో బుధవారం నెల్లూరు జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ, జికేఎస్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో తేజో గ్రామ నిర్మాణం జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్ తెలిపారు. అందులో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం, జాబ్‌మేళా నిర్వహించడం, రాత్రిపూట బడులు నిర్వహించడం, ఉచితంగా 500 మొక్కలు పంపిణీ చేయడం తేజో గ్రామ నిర్మాణం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.కె.సర్దార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ధరణి, నాగూర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాగాలా జయమ్మ తదితరులు పాల్గొన్నారు ఇటువంటి కార్యక్రమాలతో పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి ప్రజలకు దగ్గర కావాలన్నది ప్రధాన లక్ష్యమని సర్దార్ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న వారికి కంటి సంభవించిన సమస్యలు తెలుసుకుని వారికి కంటి వ్యాధులు నయం చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రతిది కూలగొట్టడమే వైసిపి నాయకుల పని



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ప్రజావేదిక పగలగొట్టి కక్షసాధింపు చర్యలకు శ్రీకారం చుట్టారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కాగానే పంచాయితీ భవనాన్ని పగలగొట్టి ధ్వంసం చేశారని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలో ఎస్ఎస్ కళ్యాణమండపంలో పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు బుచ్చినగరపాలక పంచాయితీలో మున్సిపాల్టీ భవనాన్ని కూలత్రోసి దాని స్థానంలో మొండి బేసిమెట్టు మిగిల్చారని ఎద్దేవ చేశారు. మూడు సంవత్సరాలలో 5 మంది తహసిల్దార్లు వైసిపి నేతల అవినీతికి బలైపోయారని విమర్శించారు. మలిదేవి పనులు తెలుగుదేశం హయాంలో మంజూరు చేస్తే మరొక శిలాఫలకం వేసి నేటికి అధికార్యరూపం దాల్చలేదని అన్నారు. మలిదేవి డ్రైన్‌పైన వున్న బ్రిడ్జి రేపోమాపో కూలే స్థితిలో ఉంటే పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అవినీతి ఉబిలో కూరుకొని పోయారని విమర్శించారు. మలిదేవి విషయంలో అవినీతికి పాలుపడ్డ అధికారిని తప్పకుండా జైలుకు పంపిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు కేవలం మట్టిపనులు, గ్రావెల్ పనులు చేసుకుంటు, రియల్ ఎస్టేట్ వారి వద్ద లక్షలరూపాయాలు దండుకుంటు ఎమ్మెల్యే ఒక్క శాశ్విత పనిచేయలేదని విమర్శించారు. వైసిపి విధానాలతో ప్రజలు విసిగిపోయారని ఆయన విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని అన్ని విధాల బ్రస్టు పట్టించారని విమర్శిం చారు. మున్సిపాల్టీ భనం నిర్మాణం నిలిపి వేశారు. పార్కు నిర్మాణం అసంపూర్తిగా నిలిపి వేశారు. వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజు వచ్చిందని హెచ్చరించారు. వైసిపి హయాంలో మాట్లాడితే కమీషన్లు మయమని విమర్శించారు. ప్రజలు టిడిపి పట్ల విశేష ఆదరణ చూపిస్తున్నారని అన్నారు. యువనాయకుడు నారాలోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో అదికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బిసిసెల్ ప్రధానకార్యదర్శి బత్తల హరికృష్ణా, కావలి వెంకటేశ్వర్లు, వింజం రామానాయుడు, బండ్ల కొండయ్య, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, నెల్లూరు చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అక్తర్, షబ్బీర్, వల్లూరు శ్రీనివాసులు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, మండలంలోని పలువురు టిడిపి నాయకులు, బూత్ కన్వీనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పామంజి సుబ్బారావు మనుమడిని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ శ్రీరాంపురం గ్రామానికి చెందిన పామంజి సుబ్బారావు మనుమడు అనారోగ్యంతో నెల్లూరు నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఏ అవసరం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పామంజి సుబ్బారావు కుటుంబ సభ్యులు మాలేపాటికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనామి తిరుపతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలు విజయవంతం చేయండి



**గుడ్లూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన గుడ్లూరులో క్రీస్తుశకం ఏర్పడిన శివాలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యుత్ దీపాలతో ప్రభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి గుడ్లూరు, చుట్టుపక్కల గ్రామాల ప్రజానీకం హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా శివరాత్రి రోజున చిన్న పిల్లలచే పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. గత మూడు సంవత్సరాలుగా కరోనా కారణంగా శివరాత్రి మహోత్సవం జరుపుకోలేకపోయామని, ఈ ఏడాది అత్యంత వైభవంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగాలరని కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

## పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కావలి పట్టణ సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో చిన్నారి చింతాల దక్ష యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం కావలి పట్టణ పరిసర ప్రాంతాలైన బుడమగుంట గిరిజనులకు, పేదలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లను వితరణ చేశారు. పిడుగురాళ్ళ మండలం మోచంపాడు గ్రామ నివాసి డాక్టర్ చింతాల జయహరీష్, డాక్టర్ చింతాల వేదశ్రీ దంపతుల కుమార్తె చిన్నారి చింతాల దక్ష యాదవ్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో ఏట అడుగుపెట్టడంతో పేదలకు ఆహార ప్యాకెట్లు అందజేశారు. దాతలకు సురేంద్ర ధన్యవాదాలు తెలిపారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న రాజేష్



**కందుకూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్తివేడు నియోజకవర్గంలో కొనసాగుతున్న లోకేష్ పాదయాత్రలో బుధవారం నెల్లూరు పార్లమెంట్‌ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు. 20వ రోజు కొనసాగిన ఈ పాదయాత్రలో రాజేష్ లోకేష్‌ను కలిసిసంఘీభావం తెలిపారు. తెలుగుదేశం నాయకులు పార్టీ యువగళానికి సంపూర్ణ మద్దతు ఉందని చెప్పారు. లోకేష్ పాదయాత్ర గురించి వైసీపీ నేతలు అవాకులు, చవాకులు పేలుస్తున్నారని వారిని భయం వెంటాడుతుందని రాజేష్ ప్రశ్నించారు. ఈ నాలుగేళ్ల వైసీపీ దురాగతాలు ఇప్పుడు బయటపడుతున్నాయని, ప్రజల మద్దతు కోల్పోయారని దీంతో ఏమి చేయాలో పాలుపోక లోకేష్‌పాదయాత్ర గురించి చెడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం



**వెంకటాచలం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్‌కు సంఘీభావం తెలిపేందుకు వెంకటాచలం మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాచలం నుంచి సత్యవేడు వరకు వందలాది కార్లతో ర్యాలీగా వెళ్లారు. తిరుపతి పార్లమెంటు సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలో మిద్దమ కండ్రిగ గ్రామంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెంట నడిచినా కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో రాష్ట్రంలో తిరిగి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. లోకేష్ పాదయాత్రకు యువత అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారన్నారు. ఈ సంఘీభావం పాదయాత్రలో మండల టీడీపీ అధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, మందల మణి, ఖయ్యూం ఖాన్, రాజేంద్ర, సంది రమేష్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



**ఉదయగిరి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని నేలటూరు ,శకునాలపల్లి సచివాల యాలను ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్‌ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బం దితో సమావేశం ఏర్పాటు చేసిన ఆయ నమాట్లాడుతు ఎంఎల్‌సి ఎన్నికల నేపద్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోస్టర్లు గాని, బ్యానర్లుగాని ఎక్కడ లేకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల కోడు ముగిసే వరకు ఎన్నికల సంఘం అధికారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమానికి సచివాలయ సిబ్బంది గాజుల ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఇఓకు వినతి



**వింజమూరు, ఫి బ్రవరి15 ప్రభాత వార్త:** జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని ఎపి ఎన్ జిఓ వింజమూరు తాలూకా సంఘం అధ్యక్షుడు వెలు గోటి మధు బుధవారం జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీ విని కలిసి విన్నవించారు. ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ అంశాలు , ఇతర సమస్యలను సిఇఓ దృష్టికి తెచ్చారు. స్పందించిన సిఇఓ సమస్యలను పరిష్కరి ంచేం దుకు కృషి చేస్తామన్నారు. ఎపిఎన్‌జిఓ వింజమూరు తాలూకా సభ్యులు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కావలి మున్సిపాల్టీలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరపాలి



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీలో కమిష నర్‌గా పనిచేసి వెళ్లిన శివారెడ్డి అవినీతి కుంభకోణాలపై విజిలెన్స్ విచారణ జరపాలని జనసేన పార్టీ నేత యం.వి.సిద్ధు డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం జనసేన పార్టీ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యం.వి.సిద్ధు మాట్లాడారు. కావలి మున్సిపల్ కమిషనర్‌గా బి.శివారెడ్డి మూడేళ్లు యథేచ్ఛగా అవినీతి పరిపాలన సాగించాడన్నారు. మున్సిపల్ స్పెషలాఫీసర్‌గా కావలి ఆర్డీవో వి.శీనానాయక్ రెండేళ్లు పైబడి కొనసాగుతున్నారని, ఇప్పుడు వచ్చి కావలి మున్సిపాల్టీలో ప్రక్షాళన చేస్తాననడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా వుందన్నారు. వైసిపి పాలనలో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి మున్సిపాల్టీ పరిధిలో చేసిన భారీ అవినీతి, కుంభకోణాలపై విజిలెన్స్ విచారణ వెంటనే జరపకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. కమిషనర్ శివారెడ్డి పాలనలో కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకొని కుంభకోణాలకు పాల్పడ్డాడన్నారు. ఈ అవినీతి సొమ్మును ఎవరెవరికి వాటాలుగా అప్పజెప్పారో చెప్పాలన్నారు. విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి దోషులను ప్రజల ముందు నిలబెట్టాలని జనసేన పార్టీ నేత సిద్ధు డిమాండ్ చేశారు. అయితే రెండేళ్లుగా స్పెషలాఫీసర్‌గా వున్న ఆర్డీవో శీనానాయక్ ఆలస్యంగానైనా స్పందించి మున్సిపాల్టీలో ప్రక్షాళన చేస్తాననడం పట్ల స్వాగతిస్తున్నామన్నారు. కోట్లాది రూపాయల అవినీతి పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. మున్సిపాల్టీ పరిధిలో ప్రతి పనికి ఒక రేటును నిర్ణయించి ముడుపులు వసూలు చేశారన్నారు. కావలి ప్రజల్ని దోపిడీ చేశారన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో 150 ఎకరాల పైబడి నుడా అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్స్ వేసిన వారి వద్ద నుంచి ఎంత మొత్తంలో డబ్బులు వసూలు చేశారో విచారణ జరపాలన్నారు. అక్రమ అపార్ట్‌మెంట్లు, ఇళ్ల నిర్మాణాలకు ప్లాన్ల పేరుతో, ఇంటి పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు లంచాలు వసూలు చేశారన్నారు. మున్సిపాల్టీ కార్యాలయానికి సామాన్య ప్రజలు రావాలంటే భయభ్రాంతులకు గురయ్యేవారన్నారు. కావలి మున్సిపాల్టీని ఒక మురికికూపంగా మార్చేశారన్నారు. పందులు, కుక్కలు, దోమలు బెడదతో ప్రజలు రోగాల బారినపడి వైద్యశాలల చుట్టు తిరగలేక తల్లడిల్లిపోతున్నారన్నారు. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదన్నారు. మున్సిపాల్టీలో జరిగిన అవినీతి అక్రమాలపై జనసేన పార్టీతో పాటు వామపక్షాలు, ప్రజాసంఘాలు మున్సిపల్ స్పెషలాఫీసర్ అయిన ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రాలు అందజేశామన్నారు. ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించామన్నారు. స్పందించని ఈ ఆర్డీవో కమిషనర్ శివారెడ్డి లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోగానే స్పెషలాఫీసర్ పదవితో వచ్చి ప్రక్షాళన చేస్తాననడం విడ్డూరంగా వుందన్నారు. కావలి మున్సిపల్ స్పెషలాఫీసర్ ఆర్డీవో శీనానాయక్ ఆయన చేసిన ప్రకటనకు న్యాయం చేస్తూ చిత్తశుద్ధితో, అంకితభావంతో అక్రమ లేఅవుట్లు, అక్రమ అపార్ట్‌మెంట్ల నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని కావలి ప్రజానీకం తరపున కోరుతున్నానన్నారు. కావలి ప్రజలు అధికారుల తీరును గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకట శేషయ్య, విద్యార్థి నాయకులు విజయ్, బోగోలు జనసేన నేత ఆలూరి చంటి, కావలి రూరల్ నాయకులు తోట సాయి, మనోజ్, కిషోర్, వాహిద్, లివింగ్‌స్టన్, తదితరులు పాల్గొన్నారు.

## 24వ తేదీన మాలకొండలో బహిరంగ వేలం



**వలేటివారిపాలెం పిబ్రవరి 15, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది అనగా ఏ ప్రిల్ 1,2023 నుండి మార్చి 31, 2024 వరకు మాలకొండ శ్రీమాల్యాద్రిలక్ష్మీనరసింహస్వామి వారికి భక్తులు సమర్పించు మూడు రకంల ఐటమ్‌లకు సంబంధించి మూడవ సారి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 24వ తేదీన కొండపైన దేవాదాయధర్మాదాయ శాఖాధికారులు సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆసక్తి, అర్హత, అవసరముగల టెండరుదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. స్వామివారికి భక్తులు సమర్పించు కొబ్బరిచిప్పలు ఎండువి, పచ్చివి వసూలు హక్కుతోపాటు కొండపైన కొబ్బరికాయలు, అద్దములు, ఫొటోలు, పూలు, నిమ్మకాయలు పూజా ద్రవ్యములు (కొబ్బరికాయలు మినహా)అమ్ముకును హక్కును బహిరంగవేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు రూ.2లక్షలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాల్సిందిగా ఆయన తెలిపారు. ఇందుకు సంబందించిన షరతులు, నియమనిబంధనలకు ఆలయ సహాయ కమీషనర్ వారికిని సంప్రదించాల్సిందిగా ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జగనన్న లేఅవుట్‌లు ఉగాది నాటికి పూర్తి చేయాలి



**వెంకటాచలం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జగనన్న లేఅవుట్‌లు ఉగాది నాటికి పూర్తి చేయాలని లబ్దిదారులకు, కాంట్రాక్టర్లకు హౌసింగ్ ఈఈ నాగరాజు తెలిపారు. మండలంలోని వెంకటాచలంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీని బుధవారం ఈఈ నాగరాజు, డీఈ వరప్రసాద్, ఏఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ ప్రభుత్వం లబ్దిదారులకు కమ్మి, సిమెంటు, ఇసుక తక్కువ ధరకే ఇస్తున్నారని, గిరిజనులకు రూ.15వేలు అదనంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఉగాది లోపు అనుకున్న టార్గెట్‌ను పూర్తి చేయాలని తెలిపారు. పొదుపు ద్వారా రూ.35వేలు ప్రతి లబ్దిదారునికి ఇప్పించే బాధ్యత హౌసింగ్ సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వం తక్కువ ధరకు కిటికీలు, ఇటుక సామగ్రి అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క లబ్దిదారుడు ఉగాది నాటికి పూర్తి చేసి గృహప్రవేశాలు చేసే విధంగా సహకరించాలన్నారు.

## వైసిపి ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం



**ఉదయగిరి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు సూచనల మేరకు ఉదయగిరి మండలం తిరుమాలపురం పంచాయితీలో బుధవారం మండల పార్టీ అద్యక్షులు చింతనబోయిన బయ్యన్న ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటింటికి తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారికి ప్రభుత్వ వైఫల్యాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగన్‌పాలనలో ప్రజలకు భద్రత లేదన్నారు. నిత్యావసర వస్తువులు విఫరీతంగా పెరిగి పోవడం వలన ఏవి కొనేటట్లు, తినేటట్లు లేవని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనిట్ బూత్ ఇన్‌చార్జి బాలకృష్ణా, గ్రామ కమీటి అద్యక్షులు జల్సా యాదవ్, తిరుమలాపురం పంచాయితీ మాజీ సర్పంచ్ యు .బాలయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, టిడిపినాయకులు బొజ్జా నరసింహులు, మాభాషా, తురకభాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**వింజమూరు ,ఫిబ్రవరి15ప్రభాతవార్త:** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా వింజమూరులో అవసరమైన పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఓ ప్రసన్నకుమారి, వింజమూరు ఎస్ఐ జంపానికుమార్‌లు సిబ్బందితో కలిసి పోలింగ్‌కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మార్చి 13న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరిగే ఓటింగ్‌కు అవసరమైన పోలింగ్ కేంద్రాలను ముందుగా గుర్తించారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శిరాజ్, సర్వేయర్ ఖాదర్ హుసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమావేశం



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండల పరిషత్ సమావేశ మందిరంలో తహసిల్దారు పద్మజా, ఎంపిడిఓ నరసింహరావు అద్యక్షతన అఖిలపక్షనాయకులతో ఎంఎల్‌సి ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమీక్షా సమావేశం నిర వ్యహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు ,ఎంపిడిఓ మాట్లాడుతు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన షెడూ ్యల్ ఈనెల 16 విడుదలౌ తుందని వారు తెలిపారు. ఈనెల 23 నామినేషన్లు చివరి తేది అని చెప్పారు. పోలింగ్ మార్చి 13 న, ఓట్లలెక్కింపు మార్చి 16 న అని వివరించారు. అప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి అమలులో వుంటుందని అన్నారు. మార్చి 13 ఉదయం 8 గంటల నుండి సాయింత్రం 4 గంటలవరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ర్యాలీలు, ప్రచారాలకు తప్పకుండా అనుమతి పొందాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు ఎన్నిలకు సంబంధించిన ర్యాలీలలో పాల్గొనరాదని అలా పాల్గోన ్నచో వారిపైన చర్యలు తీసుకోవడం జరిగితుందని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జెవివి చిత్రలేఖన పోటీల్లో 150 మంది విద్యార్థులు



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలను పురస్కరి ంచుకొని కావలి జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో బుధవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించా రు. ఈ పోటీలలో 30 పాఠశాలలకు సంబం ధించిన 150 మంది జూనియర్స్, సీనియర్స్ విద్యార్థు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, బాధ్యులు చాకలకొండ శారద, జాయింట్ కార్యదర్శిఖాదర్ బాషా, వెంకయ్య, జాన్, వెన్యూఇన్‌చార్జ్ హరినార పరెడ్డి, జెవివి ఉపాధ్యక్షులు కె.నారాయణ, కార్యదర్శి జి.హరినాథ్‌లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్ని శాస్త్రీయ దృక్పదం వైపు మళ్లించేందుకే జెవివి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఐపిఆర్‌పై అవగాహన సదస్సు



**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలో బుధవారం రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ మీద వర్చువల్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎస్.రెడ్డి తెలిపారు. కళాశాల సివిల్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు కె.జగదీష్ కోఆర్డినేటర్‌గానూ, రిసోర్స్ పర్సన్‌గా రమేష్ వ్యవహరించారని తెలిపారు. ఎగ్జామినర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిజైన్, ఇండియన్ పేటెంట్ చెన్నై వారు ఈ సదస్సు నిర్వహించారన్నారు. దేశంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అవగాహన అందరికి అవసరమని దానిని గుర్తించి ఈ సదస్సులో విద్యార్థిని, విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు ఫైనలియర్ బిటెక్ విద్యార్థులు 200 మందికి పైగా పాల్గొన్నారని తెలిపారు.

## గ్రంథాయానికి భౌతిక శాస్త్ర పుస్తకాల పంపిణీ




**కోవూరు,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కోవూరులోని శాఖా గ్రంథాలయానికి బుధవారం పచ్చిపాల రామనాథమ్మ అకడమిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్ర పుస్తకాలను చైర్మన్ రాధాకృష్ణారెడ్డి లైబ్రేరియన్ సురేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రంథాలయ నిర్మాణానికి తమ తండ్రి పచ్చిపాల శంకర్‌రెడ్డి పేరు మీదుగా 5 లక్షల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అందజేసిన ఈ పుస్తకాల్లో ఎంతో సమాచారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సాఆయి యశ్వంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మాఫియాల అడ్డాగా కోవూరు నియోజకవర్గం



**కోవూరు,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గం పూర్తిగా మాఫియాల అడ్డాగా మారిందని , దాచుకోవడం, దోచుకోవడం తప్ప అభివృద్ధి, సంక్షేమం శూన్యమని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం క్లస్టర్ ఇన్‌చార్జిలు, నియోజకవర్గ కన్వీనర్లతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లలో అభివృద్ధి శూన్యమని, ఇసుక, మట్టి, గ్రావెల్ మాఫియాతో కోట్లాది రూపాయలు దోచుకున్నారన్నారు. ఇటీవల కాలంలో ఒక కాంట్రాక్టర్ నుంచి సరైన పర్సంటేజ్‌లు రాలేదనే నెపంతో ఆ కాంట్రాక్టర్‌పై కేసులు వేసి పనులు ఆఆపివేయడం జరిగిందన్నారు. భారతదేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందన్నారు. తాము అధికారంలోకి వస్తే దశల వారీగా మధ్యపాన నిషేదం అమలు చేస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ దుకాణాలు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను దోచుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ఉద్యోగస్తులు పూర్తిగా విసిగివేశారి ఉన్నారన్నారు. ఒకటవ తేది జీతాలు ఇవ్వడమే కష్టతరంగా మారిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పోలీసుల సహకారం లేనిదే ఎమ్మెల్యే చేయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను అట్టడుగున ఉన్న ప్రజలకు చేరవేసేలా క్లస్టర్ ఇన్‌చార్జిలు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో యువత పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. ఒక్క పరిశ్రమ తేలేక నిరుద్యోగ సమస్య పూర్తిగా వెంటాడుతుందన్నారు. కేవలం వలంటీర్లను తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమీ లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధిఇకారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను మరింత పటిష్టంగా చేయడమే కాకుండా వలంటీర్లకు తగిన జీతం అందించేలా చర్యలు తీసుకుంటామని యువగళం పాదయాత్రలో లోకేష్‌బాబు చెప్పారన్నారు. రాఅష్ట్రంలో అప్పులు పెరిగాయే తప్ప ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఒక్క పరిశ్రమ కూడా తేలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన ఆంధ్రప్రదేశ్‌కు పరిరశమలు రాలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కియో కార్ల పరిశ్రమకు సంబంధించి అనుబంధ సంస్థను పొరుగున ఉన్న చెన్నైలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నాలుగేళ్లలో యువతకు ముఖ్యమంత్రి ఏం చేశారో వివరించాలని డిమాండ్ చేశారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన డాక్టర్ కె. శ్రీకాంత్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కృష్ణచైతన్య, బాల రవి, నాటకరాణి వెంకట్, మల్లికార్జున్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, సుబ్బానాయుడు, సుధాకర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, విజయ్‌కుమార్, వెంకటరమణమ్మ, లక్ష్మీనరసారెడ్డి, విజయ్‌బాబు, హరిబాబు, తదితరులు ఉన్నారు.

## హజ్ యాత్రకు దరఖాస్తు పూరింపు ఉచితం




**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే వారికి ఉచితంగా దరఖాస్తును నింపడం జరుగుతుందని అల్ ఫైజి హజ్ సొసైటీ నెల్లూరు శాఖ ప్రతినిధులు తెలిపారు. బుధవారం నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్లికేషన్‌ను ఫిల్ చేసి తమ పేరును నమోదు చేసుకోవాలని, దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ నుంచి స్వీకరించడం ప్రారంభమైందని మార్చి 10వ తేదీ స్వీకరణకు చివరి గడువు అని స్పష్టం చేశారు. నెల్లూరు నగరం మూలాపేట మదరసా జామియా నూరుల్ హుదా అరబిక్ పాఠశాలలోని కార్యాలయంలో దరఖాస్తులకు పూర్తి చేసి దరఖాస్తు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు పాస్‌పోర్ట్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, కోవిడ్ 19 వ్యాక్సినేషన్ సర్టిఫికేట్, బ్లడ్ గ్రూపు, ఏదైనా జాతీయంగా గుర్తింపు పొందిన బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు రెండు తన వెంట తీసుకొచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని వారు వివరించారు. జనాబ్ ఎండీ తారీఖ్ అహ్మద్ సాహెబ్, మౌలానా మొహమ్మద్ ఇలియాజ్ జామియి, కన్వీనర్ హజ్ కమిటీ మెంబర్ జమిత్ ఉలమ ఉపాధ్యక్షులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమాచారం కావాలంటే 9848215316, 9948279671, 9440511919 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## నారాలోకేష్‌ని కలిసిన చెంచలబాబుయాదవ్



ఉదయగిరి ఫిబ్రవరి 15 ప్రభాత వార్త తిరుపతి పార్లమెంట్ సత్య వేడు నియోజకర్గం లోని కె. వి.బిపురం మండలం మిద్దె కండ్రిక గ్రామంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో కలిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.చెంచలబాబుయాదవ్ పాదయాత్రలో నడిచారు .ఆయనతోపాటు ఉదయగిరి, కలిగిరి మండలాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లినట్లు తెలిపారు.


### గ్రామ పంచాయితీ కార్యాలయము, చెర్లోపాలెం
కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2023 **టెండరు ప్రకటన** తేది 16.02.2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం,చెర్లోపాలెం గ్రామ పంచాయితీ 2023-2024 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన కార్మికులను సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులో పాల్గొనదలచినవారు తేది 28.02.2023 మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు స్వీకరించబడును.సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలుచేయవలెను.ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయం పనిచేయువేళలలో సంప్రదించగలరు.

| క్ర.సం. | టెండరు వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది 01.04.2023 నుండి 31.03.2024 వరకు గ్రామ పంచాయితీ పరిధియాలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రతి నిత్యం (1) ఒకరు ను, మంచి నీటి సరఫరా నిర్వహణ స్కీము పనులను చేయుటకు (1) ఒకరును మొత్తం ఇద్దరు(2) ను నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒకనెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt.27.03. 1999 మరియు GO MS NO.57, Dt.13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను. | 2000.00 |

సం/- పి.హేమలత, పంచాయితీ కార్యదర్శి, చెర్లోపాలెం గ్రామ పంచాయితీ.



### శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము
మాలకొండ, వలేటివారిపాలెం మండలము, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్‌సి నం.ఏ1/04/2023 **టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన** తేది : 15.02.2023

2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి తేది 01.04.2023 నుంచి 31.03.2024 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి మూడవ పర్యాయము ఈ క్రింది తెలిపిన ఐటంలకు తేది 24.02.2023 శుక్రవారము మధ్యాహ్నం 12 గంటల నుండి సదరు దేవస్థానము కొండపైన గల కళ్యాణ మండపము నందు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షములో దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి వారిచే టెండరు కం బహిరంగ వేలము పాటలు జరుపబడును.

| క్ర.సం | పాట వివరములు | చెల్లించాల్సిన ధరావత్తు |
|---|---|---|
| 1 | భక్తులచే సమర్పించబడు కొబ్బరి చిప్పలు (ఎండువి మరియు పచ్చివి) పసూలు హక్కు | రూ.2,00,000.00 |
| 2 | కొండపైన కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు (కొబ్బరి కాయ మాత్రమే అమ్మవలెను) | రూ.5,00,000.00 |
| 3 | కొండపైన అద్దములు, ఫోటోలు మరియు పూలు, నిమ్మకాయలు పూజాద్రవ్యములు (కొబ్బరి కాయ మినహా) అమ్ముకొను హక్కు | రూ.2,00,000.00 |

టెండర్ కం బహిరంగ వేలం పాట షరతులు

1. శ్రీయుత కమీషనర్ దేవాదాయశాఖవారి సర్క్యులర్ నం.ఏ4/21289/2011, తేది 02.08.2011 ప్రకారము హిందూ మతమును ఆచరించువారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు.
2. హెచ్చు పాటదారులు పాట తెగిన వెంటనే పాట మొత్తము చెల్లించవలెను. అట్లు చెల్లించని ఎడల హెచ్చు పాటదారుని డిపాజిట్ దేవస్థానము అకౌంట్‌కు జమ చేసుకొని మరలా పాట జరుపబడును.
3. మిగిలిన వేలము షరతులు మాలకొండలో కార్యనిర్వహణాధికారి కార్యాలయము నుంచి తెలుసుకోవచ్చును.

- ఇట్లు సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి


## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని, ఈ దిశగా ఏజెన్సీలతో, సంబంధిత ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడీవో కార్యాలయంలో బుధవారం ఆయన ఎంఈవో రహీమ్, కో ఆప్షన్ సభ్యుడు జుబేర్ బాషాలతో కలిసి పథకం అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను ఏజెన్సీ తప్పక అమలు చేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే కోడిగుడ్ల విషయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పక ఉండాలన్నారు.

## పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**కావలి రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కావలి బుడమగుంట గిరిజన కాలనీలోని వంద గిరిజన కుటుంబాలకు బుధవారం హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. కావలి పట్టణానికి చెందిన విశ్రాంత తహశీల్దార్ సిరాజ్ మొగల్ కుమారుడు సమీర్‌బేగ్ మొగల్ , కోడలు పర్వానాజ్‌ల సౌజన్యంతో ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు, అరటిపండ్లు అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత తహశీల్దార్ సిరాజ్ మొగల్ మాట్లాడారు. ఆకలితో అలమటించే నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు తమ కుమారుడు, కోడలు సహకారంతో చేపట్టడం జరుగుతుందన్నారు. సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ దాతలు ఎక్కడో అమెరికాలో వుంటూ ఇక్కడి నిరుపేదల ఆకలితీర్చడం చాలా సంతోషంగా వుందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను గుర్తించి నిరుపేద గిరిజనుల ఆకలితీర్చిన దాతలు సమీర్‌బేగ్ మొగల్, పర్వానాజ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ సభ్యులు ప్రభయ్య, షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎ పథకంలో పనిచేసే సిఆర్‌పిలకు జీతాలు పెంచాలి




**అనంతసాగరం,ఫిబ్రవరి15ప్రభాతవార్త:** ఎస్ఎస్ఎ కార్యాలయ పరిధిలో మండలాల్లో పనిచేసే సిఆర్‌పి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటెంట్, ఎంఐఎస్‌లు, మెసెంజర్లకు , ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటిలకు ప్రభుత్వం వెంటనే జీతాలు పెంచాలని పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మేఘన వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ యేశారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో బుధశారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన విలేకర్లతో కెజిబివి ఉపాధ్యాయులు , సిఆర్‌పిలు అందరూ ఎస్ఎస్ఎ పరిధిలోనే పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులు కానీ కొందరికి జీతాలు పెంచి మండల పరిధిలో పనిచేసే ఈ వర్గం ఉద్యోగులకు జీతాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం 23శాతం జీతాలు వీరికి పెంచాలని, మెసెంబర్లు అతి తక్కువ వేతనం తీసుకుంటున్నారని వారికి కనీస వేతనం చెలిల ంచాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 50వేల టీచర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే డియస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. అందరి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో నిస్వార్ధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల అభ్యర్థిగా తాను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి తమ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ అనంతసాగరం మండల అధ్యక్షుడు వద్దిబోయిన వెంకటేశ్వరరెడ్డి, యూత్‌మండల కార్యదర్శి ఎస్.కె.సాదిక్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్.కె.ఖాజామొహిద్దీన్, పాపిశెట్టి నర్శింహులు, మండల కార్యదర్శి అన్వర్‌బాష, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాలపై రైతులు దృష్టి సారించాలి



**కోవూరు,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు నూతన వరి వంగడాలపై ప్రత్యేక దృష్టి పెటాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఓబయ్య, డాక్టర్ సురేఖలు తెలిపారు. కోవూరులోని జాతీయ రహదారిలో రైతు భాస్కర్‌రెడ్డి నూతనంగా పండించిన 3082 వరి రకాన్ని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రకం వరిపంట తెగుళ్లను తట్టుకుని దిగుబడి బాగా ఇస్తుందని, ఇటువంటి నూతన వరి వంగడాలపై రైతులు దృష్టి దృష్టి పెట్టి వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యయవసాయాధికారిణి ఇందిరావతి, వీఏఏలు ఉన్నారు.

## ముసునూరు జెడ్పీ పాఠశాలలో వ్యాసరచన పోటీలు



**కావలి రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** మానవత నైతికత ఉద్యమంలో భాగంగా బుధవారం జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు జెడ్పీ హైస్కూలులో 7,8,9 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో మానవ విలువలు, నైతికతల ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జమాతే ఇస్లామి హింద్ సభ్యులు నూర్జహాన్, బుష్ర, జిల్లా మహిళా సభ్యులు ఫాతిమాలు తెలిపారు. మంచి సమాజ నిర్మాణం మానవత నైతికతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు మంచి సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసురత్నంకి ఆర్థిక సహాయం చేసిన ధర్మవరం



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త- వైద్యం** కార్పొరేషన్ ఉద్యోగి గిడ్డంగి వీధి, సంతపేటలో గత ముప్పై ఏళ్ళు గా పనిచేస్తున్న ఏసురత్నం అనే పారిశుద్ధ్య కార్మికుడి రెండు కాళ్ళు పనిచేయకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకుని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు ఆ యనకి కొంత ఆర్థిక సహాయాన్ని అం దించాడు. బుధవారం దర్గామిట్టలో ఉన్న జీజీహెచ్ ఆసుపత్రిలో 65 ఏళ్ల ఏసురత్నం తీవ్ర అనారోగ్యంతో ఉన్నాడని రెండు కాళ్ళకు ఇన్‌ఫెక్షన్ సోకడంతో లేవలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిసిన ధర్మవరం ఆసుపత్రికి వెళ్ళి ఆయనని, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించాడు. ఏసురత్నాన్ని వెంటనే కమిషనర్ ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. మెరుగైన వెద్యాన్ని అందించాలని కమిషనర్‌ని ఆయన కోరారు. ఆయనకు పండ్లు, కొంత నగదును అందించారు. ఏసురత్నం బాధ్యతలను ఆయన కుమారుడికి అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ గణేష్‌కుమార్, కేసి.భాస్కర్,సిద్ధకళ, మన్నార్‌స్వామి, గజ్జెల.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

**కోవూరు,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మార్చి 13వ తేది జరగనున్న ఉపాధ్యాయ పట్ట భద్రుల ఎన్నికలకు సంబంధించి ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని తప్పక అనుసరించాలన్నారు. మొత్తం ఈ ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయ ఎన్నికకు 1 పో లింగ్ బూత్, పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 4 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అన్ని ఫ్లెక్సీలను తొలగించడం జరిగిం దన్నారు. ఎంపీడీవో శ్రీహరి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావులు పలు సూచనలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కె. ప్రసాద్, ఎం. చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నుంచి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌రెడ్డి, టీడీపీ నుంచి పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సాధిక్, సీపీఐ నుంచి యస్థాని, సీపీఎం నుంచి సురేష్, తదితరులు ఉన్నారు.

## రైలులో నుంచి జారిపడి మహిళ మృతి

**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి-అల్లూరు రోడ్డు మధ్య కి.మీ.191/9-7ల మధ్య బుధవారం ఎగువ లైన్‌లో గుర్తు తెలియని రైలులో నుంచి గుర్తు తెలియని మహిళ జారిపడి మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. మహిళ ఎరుపు రంగు చీరతో పాటు బులుగు రంగు లంగా, రెడ్ కలర్ కల్గిన మరొక లంగా, బ్రౌన్ కలర్ ఫుల్‌హ్యాండ్స్ చొక్కా, తెలుపు, ఆకుపచ్చ, పాచి కలర్ రంగు కల్గిన మరొక చొక్కా ధరించి వుందన్నారు. మృతురాలు పొట్ట ఎడమ వైపున నల్లని పుట్టుమచ్చ కలిగి వుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 5 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు



**కోవూరు,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మొత్తం 5 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్‌లను బుధవారం ఆమె కోవూరు సీఐ రామకృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి ఒక పోలింగ్ బూత్, పట్టభద్రులకు సంబంధించి 4 పోలింగ్ బూత్‌లను ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. కోవవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి ఉన్నారు.

## చిరంజీవి యువత అధ్యక్షునికి జనసేన నేతల సత్కారం



**నెల్లూరు,ఫిబ్రవరి15 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా చిరంజీవి యువత నూతన అధ్యక్షునిగా ఎంపికైన మార్కెట్ సురేష్‌ను బుధవారం ఆయన నివాసంలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు నగరంలో అందరికి సుపరిచితులైన సురేష్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక కావటం అభినందనీయమన్నారు. సురేష్ ఆధ్వర్య ంలో యుతవ మరింత బలపడటం ఖాయమన్నారు. అభిమనా సంఘ నాయకులు జనసేన బలోపేతానికి కూడా సహకరించాలని కోరారు. సురేష్ మాట్లాడుతు అభిమానుల అభ్యునతికి సహకరిస్తామని, జనసేన బలోపేతానికి పాటుపడతామని స్పష్టంచేశారు. అనంతరం జనసేన నాయకులు ఆయనను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, సుధీర్, కంధర్, మహేష్, సందీఫ్, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు డ్రోన్ పిచికారీతో ఆదా



**చేజర్ల,ఫిబ్రవరి15ప్రభాతవార్త:** మండలంలో పంటలను సాగుచేసి ఉన్న రైతులకు డ్రోన్‌తో పురుగు మందులను పిచికారీ చేయడం వలన సమయం, మందు ఆదా అవుతాయని క్లారియన్ ఇన్నోవేషన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. చేజర్ల మండలం గొల్లపల్లిలో బుధవారం పత్తిపంటలో మందులను పిచికారీ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఉడతా హజరత్తయ్యకు చెందిన పొలంలో డ్రోన్‌ద్వారా మందులను పిచికారీ చేసి చూపించారు. పంటలను తొక్కకుండా డ్రోన్ పంట పైనుంచి మందులను చల్లడం వలన నేరుగా మొక్కలకు మందు బాగా పడుతుందన్నారు. మందు వినియోగం , అందుకు ఉపయోగించే నీటి వినియోగం కూడా తక్కువగా ఉంటుందన్నారు.ఈ డ్రోన్‌ద్వారా వరి, మిరప, ఇతర పంటలపై పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే పంట కాలానికి వరుస పద్ధతిలో డైరెక్ట్ సీడింగ్ డ్రోన్‌తోనే చేసుకునే విధానంలో డ్రోన్‌లను అందుబాటులోకి తెస్తామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ డ్రోన్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ రైతులు పేర్కొన్నారు.

## బాలికలు అవగాహనతో మెలగాలి



**చేజర్ల,ఫిబ్రవరి15ప్రభాతవార్త:** బాలికలు సమాజంలో పెరుగుతున్న చెడు కార్యక్రమాలు , అసాంఘిక దాడుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిపిఎస్ డిసిపిఒ బి.సురేష్ పేర్కొన్నారు. బుధవారం ఆదూరుపల్లి అంబేద్కర్ గురుకులంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. 18సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలకు వివాహాలు చేస్తామని కుటుంబ సభ్యులు పేర్కొంటే తల్లిదండ్రులను వ్యతిరేకించాలన్నారు . ఒకవేళ తల్లిదండ్రులు మాటవినకుంటే 1098కు , 100కు కాల్ చేయాలన్నారు. సమీపంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు సమాచారం ఇస్తే బాల్యవి వాహాలను అరికట్టే వీలుంటుందన్నారు. చిననతనంలోనే వివాహాలు చేసుకోవడం వలన అనేక అనర్ధాలు కలుగుతాయన్నారు. తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం , ఆడపిల్ల భారమని భావించి ఆ భారాన్ని దింపుకోవాలన్న ఆలోచనతో బాల్యవివాహాలు చేయడం వలన ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మంచి పోషకవిలువలున్న ఆహారపదార్థాలను వాడడం వలన శక్తి వస్తుందన్నారు. ఆకుకూరలు, తృణ ధాన్యాలు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని పొదలకూరు ఐసిడిఎస్ సిడిపిఒ మురగళ్ళ అన్నపూర్ణ పేర్కొన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ వలన కలిగే అనర్ధాలు , వారి స్వభావాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఎక్కడెక్కడ తాకరాదో అన్న విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఆపదసమయంలో తమను తమను ఎలా రక్షించుకోవాలన్నారు. ప్రిన్స్‌పాల్ భీమవరం శైలజాకుమారి మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమయ్యేవారని, అభివృద్ధి చెందిన నేటి తరుణంలో అన్ని రంగాల్లోను మహిళలు ముందున్నారన్నారు . బాగాచదువుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. మహిళలు రాణిస్తే ఆ సమాజమే మంచిగా ఉంటుందన్నారు . వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని ఐసిపిఎస్ సిపిఒ సమత పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ప్రిన్స్‌పాల్ ఎ.నాగలలిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.జ్యోతిలక్ష్మి, వై.సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు .

# వర్గపోరుతో నెల్లూరు రూరల్ అభివృద్ధి శూన్యం



**నెల్లూరు,ఫిబ్రవరి15 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు రూరల్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితో ఆ ప్రాంత అభి వృద్ధి మసకభారిందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జనసేన పార్టీని బలో పేతం చేసుకోవటంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం నగరంలోని స్థానిక రెండవ డివిజన్‌లోని పార్టీ కార్య కర్తలు బాలు,వినోద్, మల్లీ, శ్రీకాంత్ ఇంటి వద్దనుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా గునుకుల మా ట్లాడుతు వైకాపా ఎమ్మెల్యే కోటంరెడ్డి పార్టీపై దిక్కారస్వారం విప్పి పార్టీనుండి బయటకు వచ్చిన నాటినుండి ఈ ప్రాంతంలో రాజకీయ అనిశ్చితి నెలకొందన్నారు. అధికారులు ఎమ్మెల్యేకు సహకరించటం లేదని దుయ్య ట్టారు. ప్రజల విజ్ఞప్తులు కూడా పెడచెవిన పెడుతున్నారన్నారు. ప్రస్తుతం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని ప్రస్తుతం వాటి పనులు ప్రశ ్నర్ధంగా మారాయన్నారు. అధికార విపక్షాల నడుమ నలుగుతున్న ప్రజలకు జనసేన ప్రత్నామ్యాయంగా అవతరించిందని పేర్కొన్నారు.వైకాపా ప్రభుత్వానికి గుణపాటం చెప్పగల సత్తా తమ అధినేతకు మాత్రమే ఉందని ఆశాభావం వ్యక్త ంచేశారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను అధికారంలోని తీసుకువచ్చేందుకు అందరూ కృషిచేయ్యాలని కోరారు. అనంతరం ప్రజలకు ప్రభత్వ వైఫల్యాలను వివరిస్తూ జనసేన కరపత్రాలను పంపిణీ చేశారు. గృహాలకు జనసేన సి ్టక్కర్స్‌ను అంటించి వారి మద్దతును కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ గౌడ్, మల్లీ, వినోద్, శ్రీకాంత్ , కంధర్, బాలు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నగరంలో పోదార్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రారంభం



**నెల్లూరు,ఫిబ్రవరి15 ప్రభాతవార్త-విద్య** ఉత్తమమైన విద్యను అంది స్తున్న తమ విద్యాసంస్థల నూతన శాఖను త్వరలో నగరంలో ప్రారం భించనున్నామని పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్ మార్కెటింగ్ సీనియర్ జిఎం విశాల్ పేర్కొన్నారు.బుదవారం నగరంలోని స్థానిక డిఆర్ ఉత్తమ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాటా ్లడారు. 1927లో షెత్ ఆనందిలాల్ చేత స్థాపించట బడిందని నాటినుండి ఉన్నతవైమన విద్యను విద్యార్ధులకు అందిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన తమ విద్యాశాఖలను రాష్ట్రంలో కేవలం మూడు ప్రాంతాల్లో మాత్రమే విస్తరించామని, ప్రస్తుతం నెల్లూరు నగరంలో ప్రారంబిస్తుందుకు సంతోషంగా ఉందన్నారు. నూతనంగా ప్రారంభించనున్న పాఠశాలలో రెండు ఎకరాల్లో ఉంటుందని, ప్రీ ప్రైమరి, గ్రేడ్5 వరకు అడ్మిషన్స్‌ను ప్రారంబిస్తున్నామన్నారు. నెల్లూరీయులు తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 22వ డివిజన్‌లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో బు ధ వారం 22వ డివిజన్‌లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీ ధర్‌రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆ ప్రాంత ప్రజలు ఆయన అభిమానులు పార్టీలక తీతంగా పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పార్టీకి దూరం కావడానికి గల కారణాలను వివరించారు. తనపై అను మా నం ఉన్న చోట తాను ఉండకూడదని ఉద్దేశం తోనే అధికారాన్ని వదులుకొన్నానన్నారు. నేడు కష్టనష్టాల్లో నాకు తోడుగా ఉన్న మీ అందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తు కాలంలో మరింత అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలే న్యాయ నిర్ణేతలుగా రానున్న ఎన్నికల్లో ఏ తీర్పు ఇచ్చినా శిరసా వహిస్తానని, అలాగే ఒక సైనికుడిలాగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నగర అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, 22వ డివిజన్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కావలిలో రౌడీయిజాన్ని అణిచివేస్తాం



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కావలిలో రౌడీయిజం పేట్రేగిపోతుందని వెంటనే అణచపోతే ప్రజలు బ్రతికే పరిస్థితుల్లో లేరని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలితో పాటు రాష్ట్రమంతా రౌడీయిజం సాగుతుందని ఆయన దుయ్యబట్టారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని 40వ వార్డులో బుధవారం 26వ రోజు ఇంటింటికి టిడిపి కరపత్రాలను అందజేసి వైసిపి అరాచక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రచారానికి తొలుత కావలి పట్టణ ట్రంకురోడ్డు జెండా చెట్టు సెంటర్ ఖాదర్‌వలి దర్గాలో మాలేపాటి, టిడిపి నేతలు ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు నిర్వహించారు.అనంతరం ఈ వార్డులో ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారు. కావలి ప్రజలను గాలికొదిలేసి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వ్యాపారాలు చక్కపెట్టే ప్రక్రియలో నిమగ్నమయ్యారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధే తప్ప వైసిపి నేతలు అభివృద్ధిని విస్మరించి దోపిడీ చేయడంలో నిమగ్నమయ్యారన్నారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. కావలి మున్సిపాల్టీలోని ప్రతి వార్డులో ప్రజలు సమస్యలతో తల్లడిల్లిపోతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రానున్న తెలుగుదేశం పార్టీ పాలనలో ఈ వార్డులోని సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమ గీతం పాడి రాష్ట్ర భవిష్యత్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో మహిళలే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పడం శుభపరిణామమన్నారు. ఈ చెత్తతో పన్నుల ఖర్మ ఏమిటని మహిళలు వాపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, మాజీ కౌన్సిలర్ సన్నిబోయిన మధుయాదవ్, షేక్ మస్తాన్, షేక్ ఖాదర్‌బాషా (ఇట్టు), తటవర్తి వాసు, కర్నాటి వెంకట సుబ్బారావు, గొట్టిపాటి రాము, గుండ్లపల్లి శివాజీ, దార్ల శివకుమార్, కె.అశ్విని, షకీలా, లక్ష్మి బేబి, శారద, ఆనందమ్మ, మొహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# సమీర్‌ఖాన్‌కు పరామర్శిస్తున్న అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం** రెండు రోజులు నాడు నగరంలోని దర్గామిట్టలోని బారాషాహిద్ దర్గాలో సయ్యద్ సమీ చేతిలో దాడికి గురై నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకుడు సమీర్‌ఖాన్‌ను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్‌అజీజ్ సమీర్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సమీర్‌ఖాన్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పరామర్శలో రాష్ట్ర అధికార ప్రతినిధి మైనార్టీ సెల్ హయాత్‌బాబా, జిల్లా అధికార ప్రతినిధి సాభిర్‌ఖాన్, జలదంకి.సుధాకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పధకాలకు కోడ్ వర్తించదా?



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం** అమలు లో ఉన్న పథకాలకు సైతం ఎన్నికల కోడ్‌ను సా కుగా చూపుతూ అడ్డగోలు నిబంధనలతో లబ్ధిదా రులకు జగన్ కోత వేస్తున్నాడని ధర్మవరం .సుబ్బారావు ఆరోపించారు. బుధవారం నగరంలోని 47వ డివిజనులో ఆ డివిజన్ ఇన్‌చార్జ్ ధర్మవరం .గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో సంతపేటలో ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ధర్మవరం పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరిలో ఇవ్వాల్సిన అసరా నగదును ఫిబ్రవరిలో కూడా అందించకపోవడం దారుణమన్నారు. నిబం ధనలతో నాలుగో విడతకు కూడా మంగళం పాడేం దుకు ప్రభుత్వం సిద్ధమైనట్లుందన్నారు. ఇప్పటికే అ మ్మఒడి, ఫీజురీఎంబర్స్‌మెంటులలో ఒక్కొక్క వాయి దా జగన్ సర్కార్ ఎగ్గొట్టిందని తెలిపారు. పెండింగ్ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో జగన్ ప్రకటించాల న్నారు. పేదలకు ఇళ్ళ స్థలాల పంపిణీలో అంకెల గారడీతో జగన్ మోసం చేశాడని ఆరోపించారు. నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను చూసి వైసీపీ నేతలు భయబ్రాంతులకు గురి అవుతున్నారడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని, అందుకు నిదర్శనం పాదయాత్ర జరగకుండా అడ్డుకునేందుకు వారు చేస్తున్న ప్రయత్నాలేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేసి.భాస్కర్, వీరమల్లు.చంద్ర, మన్నారుస్వామి, జి.నాగార్జున, అద్దంకి.చంద్ర, సిద్ధకళ తదితరులు పాల్గొన్నారు.